రాగం : తాళం : గానం :

రచన : ద్విభాష్యం శ్రీలక్ష్మీవందనం సంగీతం : కె. రామాచారి

# 109. జగతిని

ప ॥ జగతిని విసిరిన మల్లియలారా జాతికే వెలుగు దివ్వెల్లారా

మంచితత్వాన్ని పెంచండి, మానవత్వాన్ని నింపండి ॥ జగతిని ॥

చ ॥ 1 కులమతభేదం మనకొద్దు, కలతలు కన్నీళ్ళసలే వద్దు

అరాచకాలు, అన్యాయాలు కలలోనైనా తలవొద్దు

మనమంతా కలిసుంటేనే భారత జాతికి వెలుగు

వేయవోయి ముందడుగు నువు వేయవోయి ముందడుగు ॥ జగతిని ॥

చ ॥ 2 ప్రగతి బాటలో పయనిద్దాం ప్రేమను శాంతిని పంచే ఇద్దాం

మననేతలకల నిజమే చేద్దాం కల్లోలాలే మాపేద్దాం

భారతీయతను చాటిద్దాం, బంగరు భూమిగ చేసేద్దాం

మనమంతా ఒకే తాటిపై ఎపుడు ఇలాగే పయనిద్దాం ॥ జగతిని ॥